డిప్యూటీ సిఎంను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - సాలూరు

డిప్యూటీ సిఎం పి.రాజన్నదొరను గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కలిశారు. గతంలో పని చేసిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు బదిలీపై వెళ్లిపోవడంతో ఎస్పీగా విక్రాంత్ పాటిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆయన మర్యాదపూర్వకంగా డిప్యూటీ సిఎం రాజన్నదొరను ఆయన నివాసంలో కలిసి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ఇతర అంశాలపై చర్చించారు.

డిప్యూటీసిఎం రాజన్నదొరకు బొకేను అందజేస్తున్న ఎస్‌పి విక్రాంత్‌పాటిల్

గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎన్‌బిఎఐఆర్ డైరెక్టర్ సుశీల్

ప్రజాశక్తి - పాచిపెంట

గిరిజనులంతా వ్యవసాయ రంగంలో ముందంజ వేస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా శాస్త్రవేత్తల బృందం పనిచేస్తుందని ఎన్‌బిఎఐఆర్ బెంగళూరు డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎన్ సుశీల్ అన్నారు. మండలంలోని చిట్టెలబలో గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా ఏరువాక కేంద్రం (విజయనగరం), ఎన్‌బిఎఐఆర్ బెంగళూరు సమన్వయంతో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఆర్ఎఆర్ఎస్ (అనకాపల్లి) డాక్టర్ పివికె జగన్నాథరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన రైతుల సమావేశంలో సుశీల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి కావాల్సిన ఉపకారణాలు అందిస్తామని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశోధనా కేంద్రాల ఫలాలను శాస్త్రవేత్తల బృందం రైతుల క్షేత్రాలకు విస్తరిస్తారని, వీటిని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. రాబోయే సంవత్సరాల్లోనూ ప్రణాళికా బద్ధంగా గిరిజనుల అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ పివికె జగన్నాథరావు మాట్లాడుతూ గిరిజన రైతులు తమ ఆర్థికాభివృద్ధికి గ్రామాల్లో తాము పండించే పంటల్లో మెరుగైన సేద్య పద్ధతులు పాటించాలని కోరారు. అనంతరం మూటకూడు, చిట్టెలబ, తంగలం గ్రామ రైతులతో ఆయా గ్రామాల్లో పండిస్తున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనస పిక్కల పొడి మధుమేహ రోగానికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ పొడికి విదేశాల్లో మంచి మార్కెట్ ఉందని, దీన్ని తయారు చేసి మార్కెటింగ్ చేయడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆ దిశగా గిరిజన రైతులను సమన్వయం చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల సర్పంచులు, రైతులు మాట్లాడుతూ చిరుధాన్యాలను ఎక్కువగా సాగు చేస్తున్నప్పటికీ తమకు కాఫీ తోటలపై ఎక్కువ ఆదాయం వస్తుందని, కావున సిల్వర్ ఓక్ చెట్లు, కాఫీ మొక్కలను సరఫరా చేయాలని కోరారు. కీటక శాస్త్ర విభాగం ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ కె.శ్రీదేవి మాట్లాడుతూ గిరిజన మహిళలు ఎక్కువగా కష్టపడి పని చేస్తారని, పురుషులు, మహిళలు సమన్వయం చేసుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని, ఈ ప్రాంత అభివృద్ధికి కావాల్సిన ఉపకరణాలను సబ్ ప్లాన్ నిధుల ద్వారా అందిస్తామని, వాటిని వినియోగించే విధానాన్ని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల సహాయంతో ద్వారా తెలుసుకుని వినియోగించి అభివృద్ధి చెందాలని కోరారు. విజయనగరం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె.లక్ష్మణరావు, రైతులకు జీవన ఎరువుల వినియోగాన్ని సుడోమోనాస్ ట్రైకోడెర్మా ద్రవరూప నత్రజని భాస్వరం, పొటాష్ ఎరువుల వినియోగాన్ని వివరించారు. ఏరువాక కేంద్రం విజయనగరం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ తేజేశ్వరరావు మాట్లాడుతూ రైతులు సాగులో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను ఏరువాక కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సాగు సమస్యలకు పరిష్కారాలను పొందాలని, తమ శాస్త్రవేత్తల బృందం ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటుందని గ్రామాల అభివృద్ధికి రైతులంతా కలిసి మంచి ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. అనంతరం పాల్గొన్న రైతులందరికీ ఉచితంగా కొబ్బరి మొక్కలు ద్రవరూప జీవ ఎరువులు లింగాకర్షక బుట్టలు పసుపు పల్లేలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎం.స్రవంతి, మండల వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు, మూటకూడు, గరిసిగుడ్డి, తంగలాం సర్పంచులు మల్లేశ్వరరావు, ఆనందరావు, రాజు, రైతులు, విఎఎలు కిరణ్, అనిల్, వినోద్ పాల్గొన్నారు.

గిరిజన రైతులకు ద్రవరూప జీవ ఎరువులను అందజేస్తున్న డైరెక్టర్ సుశీల్

అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండింగ్ చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్

అభివృద్ధి పనులను త్వరగా గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అత్యంత ప్రాధాన్యత పనులకు నామినేషన్లు, అగ్రిమెంట్లు, గ్రౌండింగ్ పూర్తి అయిన వాటికి బిల్లులు చెల్లింపులు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుంచి ఎంపిడిఒలు, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో అభివృద్ధి పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం పనులకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా ఎంపిడిఒలు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. క్రాష్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో తాగునీటి బోర్లు మరమ్మతులు చేసి నీటి ఎద్దడి లేకుండా పనులు జరిపించాలని ఆయన ఆదేశించారు. ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఆసక్తి కలిగిన రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ హబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కనీసం 30 వేల మంది నిరుద్యోగుల రిజిస్ట్రేషన్ నమోదుకు గ్రామ వాలంటీర్లు, ఎపిఎంలు కషిచేయాలని ఆయన ఆదేశించారు. నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి

పార్వతీపురం : తప్పుల్లేని ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు నమోదుకు వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉంటాయని, ఆ సమయంలో మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ అంశం పరిశీలించాలన్నారు. డూప్లికేట్ ఓట్లు, ఒకే వ్యక్తికి ఎక్కువ ఎపిక్ కార్డులు, పలు చోట్ల ఓటు హక్కు ఉండటం వంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 18 - 19 ఏళ్ల యువతను ఓటర్లుగా నమోదుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జనాభా, ఓటర్ల నిష్పత్తి., జెండర్ నిష్పత్తిని గమనించాలని ఆయన చెప్పారు. ఓటర్ల తొలగింపు సూమోటోగా చేపట్టరాదని, సంబంధిత ఓటరుకు నోటీస్ జారీ చేసి నిర్ధారణ అనంతరం తొలగింపు చేయాలని ఆయన అన్నారు. 80ఏళ్లపైబడిన ఓటర్లను గుర్తించాలని సూచించారు. 18-19 ఏళ్ల గల ప్రతిపాదిత ఓటరు జాబితా, నిరాశ్రయులు, ట్రాన్స్ జెండర్లు, ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ జాబితాలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీపై చర్యలు చేపట్టామన్నారు. ఓటర్ల తొలగింపును ఎన్నికల సంఘం సూచనల మేరకు చేపడుతున్నామని ఆయన వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ జె. వెంకటరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - పార్వతీపురం

బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి (పూ.అ.భా) పి.శశిధర్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు జయంతి వేడుకలు ప్రారంభవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా ఆసుపత్రి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొంటారని ఆయన వివరించారు.

రాయితీపై మత్స్య యూనిట్లు మంజూరు

కలెక్టరేట్: రాయితీపై మత్స్య యూనిట్లు మంజూరైనట్లు డిఆర్‌డిఎ పీడీ పి.కిరణ్‌కుమార్ తెలిపారు. రాయితీపై మత్స్య యూనిట్లు ఏర్పాటుపై స్థానిక జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు విలువ ఆధారిత మత్స్య యోజన యూనిట్లు 60 శాతం రాయితీపై మంజూరుకు అవకాశం ఉందని అన్నారు. ఇతరులకు 40 శాతం మాత్రమే రాయితీ లభిస్తుందన్నారు. ఆహార శుద్ధి సొసైటీ కింద అదనంగా 35 శాతం రాయితీ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని, మంచి ఆహారం తక్కువ ధరకు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద ఫిష్ కియాస్క్‌లను రూ.10 లక్షల వరకు, ఇతర యూనిట్లు రూ.20 నుండి రూ.50 లక్షల వరకు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

పెరిగిన రిజిస్ట్రేషన్ల ఆదాయం

ప్రజాశక్తి - కలెక్టరేట్

పార్వతీపురం మన్యం జిల్లాలో రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ ఆదాయం 2022-23 సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది ఎక్కువగానే ఆదాయం వచ్చింది. 2022-23 సంవత్సరానికి గానూ రూ.51.40 కోట్లు లక్ష్యం కాగా, సంవత్సరం చివరినాటికి రూ.48.35 కోట్లు మాత్రమే చేరుకోగలిగింది. గతేడాది 48.54 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 39.65 కోట్లను చేరుకోగలిగింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా వచ్చిన ఆదాయం వివరాలిలా ఉన్నాయి.

సబ్ రిజిస్టర్ కార్యాలయం	2022-23 లక్ష్యం (రూ.లక్షల్లో)	2022-23 వసూలు రూ.లక్షల్లో
పాలకొండ	9.92	9.52
కురుపాం	2.61	2.52
పార్వతీపురం	24.16	23.30
సాలూరు	14.71	12.98

సబ్ రిజిస్టర్ కార్యాలయం	2021-22 లక్ష్యం (రూ.లక్షల్లో)	2021-22 వసూలు (రూ.లక్షల్లో)
పాలకొండ	8.8	7.65
కురుపాం	7.45	2.01
పార్వతీపురం	21.57	18.64
సాలూరు	10.71	11.34

జాతీయ కబడ్డీ మాజీ క్రీడాకారుడు మృతి

పాలకొండ : స్థానిక నగర పంచాయతీ పరిధిలో ఎన్.కె.రాజపురం ప్రాంతానికి చెందిన జాతీయస్థాయి కబడ్డీ మాజీ క్రీడాకారుడు కొయ్యాన ఆనంద్(57) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈయన కబడ్డీ క్రీడల్లో మంచి ప్రతిభసాధించి ఎన్‌కె రాజపురానికి గుర్తింపు తెచ్చాడు. ఆయన మృతి పట్ల మాజీ కౌన్సిలర్ పల్లా కొండలరావు, కబడ్డీ కోచ్ కోడి సుదర్శనరావు, ఇండియన్ పోస్టల్ మాజీ క్రీడాకారుడు వెన్నపు చంద్రశేఖర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం

ప్రజాశక్తి - సీతంపేట

ఐటిడిఎ పరిధిలో గల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకొంటామని ఐటిడిఎ పీఒ కల్పనాకుమారి అన్నారు. గురువారం జిసిసి, వైకెపి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ విడివికెల అభివృద్ధికి జిసిసి, వైకెపి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈశాఖల పనితీరును అడిగి తెలుసుకొన్నారు. సిబ్బంది నిజాయితీతో సక్రమంగా పనిచేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ఈ సందర్భంగా జిసిసి, వెలుగు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిసిసి డిఎం సంధ్యారాణి, ఎపిఒ రోసిరెడ్డి, వైకెపి ఇన్‌ఛార్జి ఎపిడి ఆర్‌వి రమణ, డిపిఒ సతీష్, టిపిఎంయు మండలాల ఎపిఎంలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు నాణ్యతతో చేపట్టాలి

ఐటిడిఎ పరిధిలోని పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను నాణ్యతతో చేపట్టాలని ఐటిడిఎ పిఒ కల్పనా కుమారి అన్నారు. గురువారం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు అవసరమయ్యే పనులను గుర్తించి వాటిని ముందుగా చేయాలని సూచించారు. మరుగుదొడ్లకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. నాడు-నేడు పనులకు సిమెంట్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకొంటామన్నారు. ఏకలవ్య మోడల్ పాఠశాలల పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. శ్రీకాకుళంలో ఆశ్రమ పాఠశాలకు మంజూరైన అదనపు వసతి గృహ భవనం ప్రారంభించేందుకు ఎదురయ్యే స్థల సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఇఇ జి.మురళి, డిఇలు కృష్ణమోహన్, సిమ్మన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెబుతున్న పిఒ

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

గిరిజన ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని పిఒ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని అన్నారు. తాగునీరుకు సంబంధించిన పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ జాన్ బెహర్, డిఇలు ఢిల్లీశ్వరరావు, సుదర్శనరావు, మధుసూదనరావు, దుర్యోధన, జెఇ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం పిహెచ్‌సి, ఆశ్రమ పాఠశాల తనిఖీ

పాలకొండరూరల్ : మండలంలోని అన్నవరం పిహెచ్‌సిని పిఒ కల్పనా కుమారి తనిఖీ చేశారు. ఆసుపత్రి మెడికల్ రికార్డులను ఆమె పరిశీలించారు. ఫార్మసీకి సంబంధించిన రికార్డులు లేదని చెప్పడంపై ఫార్మాసిస్ట్‌ను ప్రశ్నించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలు వెంటనే పరిశుభ్రం చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. వైద్యాధికారులు విధుల్లో లేకపోవడంపై ప్రశ్నించగా, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి వెళ్లారని సిబ్బంది తెలిపారు. అనంతరం పాలకొండలో ఆశ్రమ పాఠశాలను ఐటిడిఎ పిఒ తనిఖీ చేశారు. పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులకు హిందీ పాఠ్యంశాలపై పరిజ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంకా సులభంగా అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. పాఠశాల పరిసరాలు, కిచెన్ బాగులేకపోవడం స్పందించి పరిశుభ్రంగా ఉంచాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ఎం రామ్మోహనరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహానికి విఆర్‌ఎలు వినతులు

కురుపాం : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విఆర్‌ఎలంతా సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని ఆ సంఘ మన్యం జిల్లా అధ్యక్షులు జి.ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విఆర్‌ఎల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్ జయంతి రోజున కార్యక్రమాలు చేపట్టమని ఆయన విగ్రహానికి వినతులు, ఎమ్మెల్యేల ఇంటికెళ్ళి తమ సమస్యలను వివరించాలన్నారు. అప్పటికీ ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో మేలో విజయవాడలో రిలే నిరహార దీక్షలు చేపడుతామని, దీనికి విఆర్‌ఎలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

నేటి నుంచి ప్రచారభేరి

సాలూరు: దేశంలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నిర్వహించనున్న 14నుంచి 30వరకు ప్రచార భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ నాయకులు టి.రాముడు, టి.శంకర్ కోరారు. గురువారం దీనికి సంబంధించిన గోడపత్రికను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని చెప్పారు. ఈ విధానాలను ప్రతిఘటిస్తూ సిపిఎం, సిపిఐ చేపట్టనున్న కార్యక్రమంలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ హేమలత

రీ సర్వేను పరిశీలించిన ఆర్‌డిఒ

సాలూరు : మండలంలోని బాగువలసలో రీ సర్వే పనులను పార్వతీపురం ఆర్‌డిఒ కె.హేమలత గురువారం పరిశీలించారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో రాళ్లు వేయాలని ఆదేశించారు. గోతులు తవ్వే యంత్రాలను పెంచాలని కోరారు. రోజులో 70నుంచి 80 రాళ్లు వేయాలని సూచించారు. రైతుల సహకారం తీసుకుని రాళ్ల వేయాలని ఆదేశించారు. ఆమె వెంట తహశీల్దార్ రామస్వామి, విఆర్ఒ శ్రీరాములు నాయుడు, సర్వేయర్ వున్నారు.

ఎఎంసి పాలకవర్గం గడువు ఆరు నెలల పెంపు

పార్వతీపురం రూరల్ : స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ఎం.భాగ్యలక్ష్మి మరో ఆరు నెలలు కొనసాగనున్నారు. ప్రస్తుతం ఉన్న కమిటీ గడువు ఆరు నెలల పాటు పెంచి పాత వర్గాన్ని కొనసాగిస్తున్నట్లుగా ఈ మేరకు గురువారం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉత్తర్వులు విడుదల చేశారు. భాగ్యలక్ష్మి కొనసాగింపుపై ఎమ్మెల్యే అలజంగి జోగారావు, జెడ్‌పిటిసి సభ్యులు బలగ రేవతమ్మ స్థానిక ఎంపిపి మజ్జి శోభారాణి, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్ ఆనందం వ్యక్తం చేశారు.

నిన్నటి వరకు ప్రజలతో .. నేటి నుంచి పిల్లలతో

ఉపాధ్యాయుడైన ఎంపిటిసి సభ్యుడు

ప్రజాశక్తి - మక్కువ

నిన్నటి వరకు రాజకీయాల్లో ప్రజల్లో మమేకమైన ఆయన గురువారం నుంచి పాఠశాలల్లో పిల్లలతో మమేకం కావడం ఊహించలేదని తూరుమామిడి ఎంపిటిసిసభ్యులు పోల్ల అప్పారావు అన్నారు. 1998 డీఎస్సీ ఉత్తీర్ణులై ఉపాధ్యాయులుగా నియామకమైన ఆయన కె.గైశాలలో ఉపాధ్యాయుడుగా గురువారం బాధ్యతలు చేపట్టారు. తాను ఆశించిన పవిత్ర ఉపాధ్యాయ వృత్తిలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. గతంలో కోన ఎంపిటిసి సభ్యునిగానూ, ప్రస్తుతం తూరుమామిడి ఎంపిటిసి సభ్యులుగా ఏకగ్రీవంగా కొనసాగుతున్నారు. టీచర్ పోస్ట్ రావడంతో ఎంపిటిసి స్థానానికి ఆయన రాజీనామా చేయనున్నారు. దీంతో ఇక్కడి ఎంపిటిసి స్థానం ఖాళీ కానుంది. ఇక్కడ ఎంపిటిసి స్థానానికి ఎన్నిక అనివార్యమైంది.

మక్కువ : ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరిన ఎంపిటిసి సభ్యులు అప్పారావు

వైస్ ఎంపిపి రాజీనామా

పార్వతీపురం రూరల్ : మండలం ప్రజా పరిషత్ వైస్ ఎంపిపి, నర్సిపురం-1 ఎంపిటిసి పూడి శంకరరావు గురువారం తన పదవులకు రాజీనామా చేశారు. ఎంపిడిఒ విజయలక్ష్మికి రాజీనామా పత్రాలు అందజేశారు. 1998 డిఎస్‌సి, బిఇడి అభ్యర్థులకు ఉపాధ్యాయులుగా అవకాశం ఇచ్చిందని, అప్పట్లో తాను డీఎస్సీ రాసి ఉన్నందున ఇప్పుడు కె.మూలగ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా నియమింప బడినందున, వైసిపికి, వైస్ ఎంపిపి పదవులకు రాజీనామా చేసి రాజకీయ జీవితం నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని పెదబొండపల్లి పిఎసిఎస్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న గుండ్రెడ్డి దామోదరరావు కూడా 1998 డీఎస్‌సిలో ఉపాధ్యాయునిగా ఉద్యోగం లభించినందున ఆయన కూడా తన పదవికి రాజీనామా చేశారు.

అంటిపేట సర్పంచ్ రాజీనామా

సీతానగరం: మండలంలోని అంటిపేట సర్పంచ్ సిరికి మహేష్ పంచాయతీ సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తూ గురువారం డిపిఒ బలివాడ సత్యనారాయణకు, ఎంపిడిఒ ఎంఎల్ఎన్ ప్రసాద్‌కు, ఇఒపిఆర్‌డి కెకెకె వర్మలకు రాజీనామా లేఖలను అందజేశారు. మహేష్ 1998 డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికకావడం వల్ల తన సర్పంచ్ పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు.

పిఎసిఎస్ అధికారుల తీరుపై నిరసన

ప్రజాశక్తి - పాచిపెంట

తమకు తెలియకుండా రుణాలు చెల్లించాలంటూ నోటీసులను కేసలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారుల జారీ చేయడానికి బాధిత రైతులు రైతు సంఘం నాయకులు ఆధ్వర్యాన కొత్తవలస కూడలి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు మాదిరెడ్డి తిరుపతినాయుడు మాట్లాడుతూ రైతులకు సమాచారం ఇవ్వకుండా, కనీసం సమావేశం పెట్టి తెలియజేయకుండా ఈ విధంగా రైతులకు నోటీసులు పంపించి బెదిరించి డబ్బులు కట్టమనడం సరైంది కాదన్నారు. సహకార సంఘాన్ని సక్రమంగా నడిపించకుండా సూపర్వైజర్లు, సెక్రటరీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఒకపక్క ప్రభుత్వ రైతులను ఆదుకుంటామని చెప్పి మరోవైపు ఇలా ఇబ్బందులు గురి చేయడం సరైంది కాదన్నారు. అధికారుల తీరునకు నిరసనగా బాధిత రైతులతో కలిసి బ్యాంకు వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, రైతుసంఘం ఉపాధ్యక్షులు బొంగు కృష్ణ, ప్రతినిధులు అప్పలస్వామి, లంకేన రామ్మూర్తి పాల్గొన్నారు.

పోయిన డబ్బులు అప్పగించిన పోలీసులు

ప్రజాశక్తి - సాలూరు

పట్టణంలోని ఒక బ్యాంకు నుంచి డ్రా చేసిన డబ్బుని పోగొట్టుకున్న మహిళ ఫిర్యాదు ఆధారంగా కొన్ని గంటల వ్యవధిలో పట్టణ పోలీసులు ఆడబ్బులను తిరిగి బాధిత మహిళకు ఇప్పించారు. పట్టణంలోని అఫిషియల్ కాలనీకి చెందిన గంటా శాంతకుమారి గురువారం బ్యాంక్ నుంచి రూ.3 లక్షలు డ్రా చేసి ఇంటికి వెళ్లారు. బ్యాగ్‌లో డబ్బులు చూడగా లేకపోయేసరికి ఆందోళనకు గురైన శాంతకుమారి వెంటనే టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం 3గంటల సమయంలో ఫిర్యాదు చేసిన శాంతకుమారికి గంటల వ్యవధిలోనే టౌన్ సిఐ సిహెచ్.శ్రీనివాసరావు డబ్బు లను అందజేశారు. పోగొట్టుకున్న డబ్బును స్టేషన్ లో అప్పగించడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు.టౌన్ పోలీసులు ఈ కేసులో చూపించిన చొరవ పట్ల పలువురు అభినందించారు.

నగర కమిషనర్‌తో చర్చిస్తున్న పారిశుధ్య కార్మికులు, సిఐటియు నాయకులు

ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి - పాలకొండ రూరల్

స్థానికులకు ఉపాధి కల్పించాలని, గతంలో నగర పంచాయతీలో పనిచేసిన పారిశుధ్య కార్మికులకు అవకాశం కల్పించాలని కోరుతూ గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల. రమణారావు మాట్లాడుతూ కరోనా కాలంలో కష్టపడిన పారిశుధ్య కార్మికులను అప్పటి కమిషనర్ నడిపిన రామారావు హయాంలో స్పెషల్ డ్రైవ్ కింద పనిచేసిన పారిశుధ్య కార్మికులకు వేతన బకాయిలు కూడా నేటికీ చెల్లించలేదని అన్నారు. వీరులో ఎవర్నీ విధుల్లోకి తీసుకోకుండా కాలువల్లో పూడికతీతలకు బయట జిల్లా నుంచి కొంతమంది కార్మికులు తీసుకురావడానికి తీవ్రంగా ఖండించారు. గతంలో నగర పంచాయతీలో పనిచేసిన పారిశుధ్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం నగర పంచాయతీ కమిషనర్‌తో యూనియన్ ప్రతినిధికి చర్చలు జరిగాయి. బయట నుంచి తీసుకొచ్చిన వారిని రేపటితో వారి పని ముగుస్తుందని, సోమవారం నుంచి స్థానికులను తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిరసనలో యూనియన్ ప్రతినిధులు పడాలు వేణు, చింతల సంజీవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం సందర్శన

సీతంపేట : మండలంలోని దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న టెన్త్ పరీక్షా కేంద్రాన్ని పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ గురువారం సందర్శించారు. పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నవి పరిశీలించారు. విద్యార్థులకు సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూశారు. అనంతరం సీతంపేట తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. భూ సమస్యలపై వినతులు స్వీకరించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహమూర్తి, ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న పిఒ విష్ణుచరణ్

రహదారి పనుల పరిశీలన

పార్వతీపురంరూరల్ : మండలంలోని సంగంవలస పంచాయతీలోని రహదారి పనులను గురువారం ఐటిడిఎ పిఒ సి.విష్ణుచరణ్ పరిశీలించారు. సంగంవలస నుండి సీతంపేట గిరిజన గ్రామం వరకు జరుగుతున్న బిటి రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, గుత్తేదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ఉండాలని, గడువు తేదీలోగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఇ పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

గుమ్మలక్ష్మీపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చెముడుగూడ ఎంపిటిసి మండంగి రమణ తెలిపారు. ఈ శిబిరానికి యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆయన కోరారు.

పాఠశాలలో అంబేద్కర్ జయంతి

సాలూరు : మండలంలోని బాగువలస ఎస్సీ కాలనీ ఎంపిపి పాఠశాలలో గురువారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. పాఠశాల హెచ్‌ఎం ఐ.రాజమణి, విద్యార్థులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. హెచ్‌ఎం రాజమణి విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర, రాజ్యాంగ రచన గురించి వివరించారు.

భూ రీసర్వేలో అభ్యంతరాలు తెలపాలి

సీతానగరం : ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన భూరీసర్వేలో రైతులకు ఎటువంటి అభ్యంతరాలు, సమస్యలు ఉన్నా తెలియజేయాలని తహశీల్దార్ ఎన్‌వి రమణ తెలిపారు. మండలంలోని చెల్లంనాయుడువలస, లక్ష్మీపురంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. రీసర్వే నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులకు ఉండే సందేహాలు, వారిచ్చిన సూచనలు, సలహాలు స్వీకరించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వే వల్ల భూసమస్యల పరిష్కారం అవుతాయన్నారు. సభలో ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఫలహారం పంపిణీ

సాలూరు : పట్టణానికి చెందిన సాజిద్ మహమ్మద్ వర్ధంతి సందర్భంగా సాజిద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మన కుటుంబం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు గురువారం ఉదయం ఫలహారం పంపిణీ చేశారు. సాజిద్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో వృద్ధులకు ఫలహారం అందజేశారు. దీనికి ఆశ్రమం నిర్వాహకులు ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

పిఒను కలిసిన గిరిజన సంఘం నాయకులు

కురుపాం: ఇటీవల సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారినిగా బాధ్యతలు స్వీకరించిన కల్పనా కుమారిని గురువారం తమ ఛాంబర్ వద్ద నీలకంఠాపురం సర్పంచ్ ఎ.మన్మధరావు, గిరిజన సంఘ నాయకులు ఐ.రామకృష్ణ, ఎ.చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా తమ గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధిపర్చడానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.

23న తిరుమలసాయిలో నవోదయ మోడల్ టెస్ట్

జియ్యమ్మవలస : మండలంలోని పెద్దమేరంగి జంక్షన్‌లో గల తిరుమల సాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23న నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి తెలిపారు. పరీక్షకు హాజరు కావలసినవారు 9441415128 నెంబర్‌కు సంప్రదించి ముందుగా తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో మనోధైర్యాన్ని పెంచేటందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

ఓపెన్ ఇంటర్ పరీక్షలకు 14 మంది గైర్హాజరు

వీరఘట్టం : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షకు సంబంధించి 14మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ దూషి నాగమణి గురువారం తెలిపారు. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షకు 208 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ 14మంది హాజరు కాలేదని ఆమె తెలిపారు.

సమయ పాలన తప్పనిసరి

వీరఘట్టం : సమయానికి పాఠశాలకు చేరుకోవాలని ఎంఇఒ పి.కృష్ణమూర్తి కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులను ఆదేశించారు. 1998 డిఎస్‌సిలో క్వాలిఫై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు, మండల కార్యదర్శి కురమాన గోవిందరావు, మండల అధ్యక్షులు బోనంగి దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

ఏడుగురు విద్యార్థులు గైర్హాజరు

వీరఘట్టం : మండలంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా గురువారం ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి పి.కృష్ణమూర్తి తెలిపారు. మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల నుంచి 735 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు, బాలురు ఉన్నత పాఠశాల నుంచి 3, బిటివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒకరు, నీలానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒకరు హాజరు కాలేదన్నారు.

చెత్త సంపద కేంద్రాల తనిఖీ

సీతానగరం : మండలంలోని కాసాపేట, అంటి పేట గ్రామ పంచాయతీల్లో చెత్తసంపద కేంద్రాలను ఇఒపిఆర్‌డి ఇఇకె వర్మ గురువారం తనిఖీలు చేశారు. పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలతో చెత్త సంపద కేంద్రాల పనితీరు గురించి ఆరాతీశారు. చెత్తసేకరణ సమయంలో పొడి, తడి చెత్తలను వేర్వేరుగా తీసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలంటే చెత్త సంపద కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీలు , సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

గురువుకు పూర్వ విద్యార్థి ఆర్థిక సాయం

గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురానికి కొనిస నవీన్ తనకు చిన్నప్పుడు ప్రవేటు పాఠాలు చెప్పిన గురువు పాల్తేరు హరి కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం అందించి ఉదారభావం చాటుకున్నారు. పూర్వ విద్యార్థి చేసిన ఆర్థిక సాయం చూసి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.గౌరీశంకర్రావు, మాజీ సర్పంచ్ పాలక దేవానంద్, హెల్పింగ్ అండ్ సభ్యులు ఉన్నారు.

పందుల పెంపకంపై ఫిర్యాదు, నోటీసులు

గుమ్మలక్ష్మీపురం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే మార్గంలో పందుల పెంపకంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ బొత్తాడా గౌరీ శంకర్రావు యజమానికి నోటీసులందించారు. పాఠశాలకు వెళ్లే మార్గంలో పందుల పెంపకంతో తీవ్ర దుర్వాసన వెద జల్లుతోందని, దీంతో విద్యార్థులు అనారోగ్యం బారినపడే అవకాశం ఉందని ఎన్నిసార్లు చెప్పినా పట్టించకపోవడంతో నోటీసులు అందించినట్లు తెలిపారు. మరోవైపు పందుల పెంపకం నిషేధించాలని కోరుతూ ఎల్విన్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ విషయమై స్పందించిన పోలీసులు తక్షణ చర్యలు చేసుకుంటామని చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఒ బోడమ్మ ఉన్నారు.

వాత్సల్య దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందించాలి

పార్వతీపురంటౌన్ : మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన దరఖాస్తుదారులకు అవసరమైన సర్టిఫికెట్లను ఇంటి వద్దకే అందజేయాలని జనసేన నాయకులు కోరారు. గురువారం జనసేన నాయకులు గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు షరీఫ్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకాన్ని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలంటూ ఐసిడిఎస్ అధికారులు ప్రకటన చేశారని, ఆయా సర్టిఫికెట్లకు అర్హులైన వారు సచివాలయానికి వెళ్తే ముప్పు తిప్పలు పెడుతున్నట్లు దరఖాస్తుదారులు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కావున తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మిషన్ వాత్సల్య దరఖాస్తుదారులకు వాలంటీర్ల ద్వారా అవసరమైన సర్టిఫికెట్లు ఇంటి వద్దకే అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు..

మహిళలను ఆర్థికంగా మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - కురుపాం

చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తుల తయారు చేసి వాటి పై మహిళలకు శిక్షణ కార్యక్రమాలు జరిపి ఆర్థికంగా మెరుగుపరచాలా కెవికె సిబ్బంది పనిచేయాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకలపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని రస్తాకుంటుబాయి వద్ద గల కృషి విజ్ఞాన కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, నారు మొక్కలు, జీడి అంటు మొక్కలు ఎక్కువగా ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని, వివిధ రకాల కోళ్లు, గొర్రెల సంఖ్య కూడా ఎక్కువగా ఉత్పత్తి చేయాలని అన్నారు. అలాగే విధంగా వివిధ పండ్లు, కూరగాయలు రకాలపై రైతులకు అవగాహన కల్పించి, ఆధునిక వ్యవసాయం వైపు మల్లించాలని సూచించారు. కెవికె అభివృద్ధి చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం కెవికెలో ఉన్న సి-బ్లాక్ లో మొక్కలు నాటి కెవికె ఫామ్, వివిధ డెమో యూనిట్లు చూసి శాస్త్రవేత్తలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ రిజిస్టర్ జి.రామారావు, టెక్నికల్ సెక్రటరీ గురువారెడ్డి, డాక్టర్ ఎం.సురేష్ కుమార్, పరిశోధన సహ సంచాలకులు అర్ ఏ ఆర్ ఎస్ చింతపల్లి, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టిఎస్-ఎస్‌కె పాత్రో, శాస్త్రవేత్తలు మరియు కెవికె సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాలు సాగును ప్రోత్సహించాలి

సీతంపేట : రైతులకు చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని ఎ.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పాత పనుకువానివలస సమీపాన గల ఎన్‌జి రంగా వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వరి రకాలైన ఎంటియు 1064, 1061 సాగు చేసే గిరిజన రైతులకు విత్తనాలు అందించాలని అన్నారు. వ్యవసాయం టూరిజం ప్రోత్సహించాలని చెప్పారు. అక్కడ పనిచేసిన సిబ్బంది వినతి అందించారు. రోజుకు రూ.349 ఇస్తున్నారని 20 రోజులు పని కల్పిస్తున్నారని, ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని అన్నారు. 30 రోజులు పని కల్పించాలన్నారు. కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ జి రామారావు, టెక్నికల్ సెక్రటరీ గురువారెడ్డి, చింతపల్లి వ్యవసాయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఎం.సురేష్ కుమార్, సీనియర్ శాస్త్రవేత్త పి.సీతారాం, లక్ష్మీనారాయణ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు

సీతంపేట : వేతనాలు పెంచాలని వినతి కోరుతూ వ్యవసాయ పరిశోధనా కేంద్రం సిబ్బంది

రైతులు ఎదురుచూపులు

వైస్ ఛాన్సలర్ వస్తారని గోయిది, సీతంపేట తదితర గిరిజన ప్రాంతాల నుంచి మహిళలు, రైతులను తీసుకువచ్చారు. ఉదయం తీసుకొచ్చి కనీసం తాగునీరు, భోజనం సౌకర్యం కూడా కల్పించకపోవడంతో మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్తు సరఫరా లేక విద్యార్థులకు అవస్థలు

వీరఘట్టం : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో కొంతసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పరీక్ష రాసే విద్యార్థులు తీవ్రవస్థలు ఎదుర్కొన్నారు. ఒకవైపు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో పాటు ఉక్కపోత, మరోవైపు లైట్లు వెలగక, ఫ్యాన్లు తిరగక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరీక్షా సమయాల్లో విద్యుత్ కోతలు ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల అవస్థలకు గురయ్యారు.

చలివేంద్రం ఏర్పాటు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - కురుపాం

స్థానిక మేజర్ పంచాయతీ సచివాలయం వద్ద ఇఒ కె.చంద్రశేఖర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 'ప్రజాశక్తి'లో గురువారం ప్రచురితమైన చలివేంద్రాల జాడేది అన్న వార్తకు అధికారులు స్పందించి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్ హాజరై ప్రారంభించారు. అనంతరం సంతకు వచ్చిన గిరిజనులంతా ఈ చలివేంద్రంలో నీరు తాగి దాహాన్ని తీర్చుకున్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కె.గౌరీశంకరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ బడుగు, బలహీనుల ఆశాజ్యోతి

అక్కివరపు మోహన్ రావు

ప్రజాశక్తి - కలెక్టరేట్

బడుగు, బలహీనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన నాయకులు అక్కివరపు మోహన్‌రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. వివరాలులు ఆయన మాటల్లోనే...

అగ్రకులమైన బ్రాహ్మణులు మిగిలిన కులాలను అణగదొక్కే మనుధర్మ వాదుల దుర్మార్గాన్ని ఎండగట్టి దేశంలో అందరూ సమానత్వంతో అభివృద్ధి చెందాలని చాటిచెప్పిన మహనీయుడు అంబేద్కర్, ప్రజలకు ఓటు హక్కును కల్పించి సుపరిపాలనను అందించే అవకాశాన్ని కల్పించారు. మత, వాక్ స్వాతంత్ర్యం కల్పించడమే కాకుండా స్త్రీలకు చట్టసభలలో సమాన ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నా, ఆ అంశాన్ని పాలకపార్టీలు అణగదొక్కి నియంతృత్వ పాలన చేస్తున్నాయి. జన జనసేన అధినేత పవన్ కల్యాణ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తారు. ఆ బాటలోనే జనసైనికులుగా మేము పార్వతీపురం నియోజకవర్గంలో పేదలకు అండదండలు అందిస్తున్నాం. ఇందులో భాగంగా సీతానగరంలో అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించాం. బలిజిపేట మండలంలో ఏనుగుల దాడి జరిగిన కుటుంబాలను ఆదుకున్నాం. అదే మండలంలో చెల్లింపేట పేద కుటుంబం ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయాన్ని అందించాం. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి జన సైనికుల ద్వారా ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో జన సైనికులుగా నిరంతరం పని చేస్తున్నాం.

అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయం

టిడిపి సీనియర్ నాయకులు వాడాడ రాము

ప్రజాశక్తి - బలిజిపేట

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని టిడిపి సీనియర్ నాయకులు వాడాడ రాము అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

దళితులను బానిస బతుకుల నుండి విముక్తి కల్పించి, అంటరానితనాన్ని నిర్మూలించిన మహనీయుడు అంబేద్కర్. దళితుల ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అణగారిన వర్గాలకు అండగా నిలబడిన అంబేద్కర్‌కు చిన్ననాటి నుండి అంటరానితనం గురించి అనుభవం ఉంది. భారత రాజ్యాంగ రచనకు ఆయన చేసి కృషి అనిర్వచనీయం. దళితులు, పేదల అభ్యుతికి ఆయన సేవలు నేటి తరం కొనసాగించాలి. డాక్టర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక, సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయనక్కర్లేదు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయింది. ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అందరివాడు అంబేద్కర్

ఎస్‌టి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామల

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

అణగారిన వర్గాలు, దళితుల, అన్ని వర్గాల ప్రతినిధిగా అందరివాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఆధునిక ప్రజాతంత్ర భారత నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అద్వితీయం. అల్పసంఖ్యాక వర్గాల హక్కుల కోసం రాజ్యాంగ పరిషత్ వేదికగా ఆయన సాగించిన పోరాటం అసామాన్యమైంది. అంబేద్కర్ కారణంగానే నేడు దేశంలో అమలు జరిగే రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత దక్కింది. అంబేద్కర్ నిజమైన ప్రతిభను అర్థం చేసుకోవాలంటే కేవలం రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించడం వరకే చూస్తే సరిపోదు. అంబేద్కర్‌ను ఏ ఒక్క వర్గానికో పరిమితం చేయబోయే ముందు రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర, దాని చారిత్రక నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలి. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలంటే ఆయన రాసిన స్టేట్ అండ్ మైనారిటీస్ గ్రంథాన్ని తప్పక చదవాలి. బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మౌలిక సూత్రాలను అర్థం చేసుకొని ఆయన్ను ఒక వర్గానికి, ఒక కులానికి పరిమితం చేయకుండా భారతావనికి చెందిన ప్రజానీకానికి అందరికీ రాజ్యాంగపరంగా సమన్యాయం చేసిన మేధావిగా అందరివాడుగా గుర్తించడం మన కర్తవ్యం.

గిరిజన గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి -కొమరాడ

మారుమూరు గిరిజన గ్రామాల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఒ ఎల్‌వి అప్పారావుకు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం మారుమూల గిరిజన పంచాయితీ అయినా కుంతేషు పంచాయతీకి చెందిన తినుకులో 22 గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయని, ఈ గ్రామంలో ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో ఉండటం వల్ల అధికారులెవరూ సందర్శించే పరిస్థితి లేదని అన్నారు. గ్రామస్తులు గెడ్డ నీరు తాగడం వల్ల అనేకమంది వ్యాధులకు గురవుతున్నాం న్నారు. పాఠశాల లేకపోవడంతో పిల్లలకు చదువు లేని పరిస్థితి, రోడ్డు సౌకర్యం లేకపోవడం చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని తెలిపారు. నేటికీ ఉపాధి పనులు అంటే ఏమిటో తెలియని పరిస్థితిలో గిరిజన ప్రజలు ఉన్నారని గతంలో ఎప్పుడో నెల రెండు నెలలు ఉపాధి పనులు చేశారు తప్ప నేటికీ ఆ పనులు ఉపాధి పనులు అనే విషయాన్ని తెలియని పరిస్థితి ఉందని అన్నారు. దీనికి ఎంపిడిఒ స్పందించి ఈ సమస్యలు సంబంధిత శాఖ అధికారులకు పంపించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - కొమరాడ

గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఒ ఎల్‌వి అప్పారావు అన్నారు. మండలంలోని గుమడ, గంగిరేగివలస, గుణానపురం సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఉన్న వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో నిత్యం ఉండాలన్నారు. ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు స్పందన గ్రీవెన్స్‌లో తెలియ జేసిన ప్రతి సమస్యను పరిష్కరించేలా సచివాలయ ఉద్యోగులంతా సిద్ధంగా ఉండాలన్నారు. వివిధ పనుల కోసం సచివాలయాలకు వస్తున్న ప్రజలకు గౌరవం ఇస్తూ సరైన సమాధానాలు చెప్పాలని సూచి ంచారు. సచివాలయంలో ప్రభుత్వ సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా ఉంచేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పార్వతీపురం రూరల్ : విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి, రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచిం చారు. ఈ మేరకు ఆయన ఉల్లిభద్రలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి ప్రతి తరగతిలో ఉండే పాఠ్యాంశాల మాదిరిగా ఆరోగ్యం, విద్య పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమని అన్నారు. కాలానుగుణంగా ఎటువంటి అనారోగ్య లక్షణాలు ప్రబలుతాయి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం జె.అన్నపూర్ణ ఎం.జానకి, సూపర్‌వైజర్, ఎఎన్ఎం పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం

పార్వతీపురం రూరల్ : స్థానిక రాయగడ రోడ్డు మార్కెట్ యార్డు సమీపంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిబూడిదైన బడ్డీ కొట్టు, రిఫ్రిజిరేటర్‌తో సహా సామగ్రి పరిస్థితిని, స్థానిక తపాలా సిబ్బంది, వారి మిత్రుల సహకారంతో ఏర్పడిన పోస్టల్ హెల్పింగ్ హాండ్స్ సమూహం తరపున సభ్యులంతా బాధితులైన మండల శ్రీధర్, సత్యవతిని పరామర్శించారు. వీరికి ఏకైక జీవనోపాధి అయిన బడ్డీ కొట్టు పూర్తిగా బూడిదైపోవడంతో నిలువ నీడ లేకుండా తిండికి కూడా అలమటిస్తున్నామని వీరిద్దరూ రోదించారు. దీంతో తక్షణమే స్పందించి పోస్టల్ హెల్పింగ్ హాండ్స్ వారు రూ.10వేలు తమ వంతు సాయంగా తపాలా శాఖ సహాయ సూపరింటెండెంట్ సూరకత్తుల శ్రీకర్‌బాబు, సిబ్బంది చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టిసారించాలి

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని తాడికొండ క్లస్టర్ పరిధి దుమ్మంగి పంచాయతీ గుణదలో ఇరిడి ఎంపిటిసి సభ్యులు కద్రక మల్లేశ్వరరావు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. రోజు రోజుకు మారుతున్న జీవన విధానంలో తీసుకొనే ఆహారం కలుషితం కావడంతో అతి తక్కువ వయసు లోనే రోగాల బారిన పడుతున్నారని వివరించారు. రైతులు పండించే ఎరువుల్లేని పంటలతో ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. సేంద్రీయ ఎరువులు వల్ల ఉపయోగాలు, తయారీ విధానం, రైతుల వద్ద ఉన్న నవధాన్యాలు సేకరణ చేసుకోవాలని, రైతుభరోసా కేంద్రంలో దొరికిన నవధాన్యాలు ముందుగానే సమకూర్చుకొని గుణదను బయో గ్రామంగా తయారు చేయాలని రైతులకు సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పురుషోత్తం, ఎన్ఎఫ్ ఇన్చార్జ్ ఢిల్లేశ్వరరావు, సిఆర్పిలు శ్రీహరి, వెంకటరావు పాల్గొన్నారు.

గ్రామంలో ర్యాలీ చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

వ్యవసాయ సహాయకులకు శిక్షణ

ప్రజాశక్తి - బలిజిపేట

మండల స్థాయిలో భూసార పరీక్షలపై గ్రామ వ్యవసాయ సహాయకులు శిక్షణా కార్యక్రమం గురువారం స్థానిక ఆర్‌బికె, పంట ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు టి.వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు ద్వారా భూసార స్థాయి, స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. మట్టి నమూనాలు గెత్తం పోగులు, నీటి నిల్వలు, నీడ, అప్పుడే ఎరువులు వేసిన పొలంలో మట్టి నమూనాలు తీయరాదని తెలిపారు. పొలంలో పంట లేని చోట, వేసవిలో పొలాల్లో మట్టి నమూనాలు సేకరించాలన్నారు. రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ సహాయకులు నిబద్ధత కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ శ్రావణ్ కుమార్, వ్యవసాయ శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని గుచ్చిమిలో మండల వ్యవసాయాధికారి ఎస్.అవినాష్ ఆధ్వర్యాన గ్రామ వ్యవసాయ సహాయకులకు భూసార పరీక్షా విధానంపై శిక్షణ ఇచ్చారు. రైతులు మంచి దిగుబడులు సాధించాలంటే భూసార పరీక్షలు అత్యంత ముఖ్యమైందని, కావున భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు సాగు చేస్తేనే మంచి పంటదిగుబడులు సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, సర్పంచ్, రైతులు పాల్గొన్నారు

విఎఎలకు భూసార పరీక్షలను వివరిస్తున్న వ్యవసాయాధికారులు

చిన్నబొండపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

మండలంలోని చినబొండపల్లిలో గురువారం స్థానిక సర్పంచ్ గండి శంకరరావు, ఎంపిటిసి సభ్యులు ఎంపిటీసీ బంకురు రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు.

సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వైసీపీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని, వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక చేకూరిన లబ్ధి, ప్రజలు పొందిన ప్రయోజనాలతో పాటు గత ప్రభుత్వంలో ప్రజలు మోసపోయిన వైనాన్ని వివరించారు. అనంతరం వారి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపిపి సిద్ధ జగన్నాధరావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, జెసిఎస్ కన్వీనర్ బంకపల్లి వాసుదేవరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు

పాలకొండ రూరల్ : నగర పంచాయతీ పరిధిలో 16వ వార్డులో చీమలవీధి, గెడ్డకుమ్మరివారివీధి, లుంబూరువారివీధిలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు. వైసిపి పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. మరోసారి ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కడగల రమణ, భాసూరు కాంతారావు, కిల్లారి మోహన్, అర్బన్ గృహసారథుల సమన్వయ కర్త కోడెం విజయ్‌కుమార్ తదితరులున్నారు.

జగన్‌పై తిరుగుబాటుకు ప్రజలు సిద్ధం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు, ఆయన పార్టీపై తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకు ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. మండలంలోని తాళ్లబురిడిలో గురువారం మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి భవిష్యత్తులో వారికి ఉచిత విద్యుత్తు లేకుండా చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. జగన్ విధానాలతో విసిగిపోయిన ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం విధానాలను వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డి.మోహనరావు, నాయకులు పాల్గొన్నారు.

వీరఘట్టంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వీరఘట్టం

మండల కేంద్రమైన వీరఘట్టంలో ఇఒ వి.రామచంద్రరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా కాలువలో పూడికలు తొలగించి, మినీ జెసిబి ద్వారా చెత్తాచెదారాన్ని తరలించారు.

నేరాలు ఘోరాలు

అకస్మాత్తుగా హమాలీ మృతి

ప్రజాశక్తి - భామిని

మండలంలోని కాత్రగాఢ -బి గ్రామానికి చెందిన హమాలీ కూలి గౌడు ఆనందరావు (38) అకస్మాత్తుగా మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. తోటి కూలీలు తెలిపిన వివరాలు ప్రకారం కాత్రగాఢ -బి గ్రామానికి చెందిన ఆనందరావు భామిని ఎఫ్‌సిఐ గోడౌన్‌లో కళాసీగా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే గురువారం కూడా పనులు చేస్తుండగా ఆనందరావు ఒక్కసారిగా కుప్పకూలాడు. తోటి కూలీలు హుటాహుటిన భామిని పిహెచ్‌సికి తరలించారు. అయితే అప్పటికే మరణించాడు. ఆయనకు భార్య భాను, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పనికి వెళ్లిన భర్త మృతి చెందడంతో, ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

కురుపాం : స్థానిక మేజర్ పంచాయతీ కురుపాంలో గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సింహాచలం, ఆర్ఐ పిఎల్‌వి ప్రసాద్ దాడులు నిర్వహించి కొత్తకోట నాగేశ్వరరావు అనే వ్యాపారి వద్ద అక్రమంగా నిల్వ ఉన్న పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26 బస్తాల్లో ఉన్న 1540 కేజీల (రూ.58520 విలువ గల) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా వ్యాపారం చేసినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ జె.మెరకయ్య, విఆర్ఎ జి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనంచేసున్న పిడిఎస్ బియ్యం